బాధ్యతలు స్వీకరించిన కొత్తగూడెం ఓఎస్డీ, భద్రాచలం ఏఎస్పీ

భద్రాద్రి ఎస్పీని కలిసిన ఇద్దరు అధికారులు

ఇద్దరు అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 3 : కొత్తగూడెం ఓఎస్డీగా ఐపీఎస్ అధికారి పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీగా ఐపీఎస్ అధికారి అంకిత్‌కుమార్ శంఖ్వార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇద్దరూ 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారులే. బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రాద్రి జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీకి ఇద్దరు ఏఎస్పీలు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారికి సూచించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు ఐపీఎస్‌లను ఎస్పీ అభినందించారు.

ఐజీ కార్యాలయానికి అశ్వారావుపేట సీఐ అటాచ్

- ఎస్సై ఆత్మహత్యాయత్నం ఎఫెక్ట్
- నలుగురు కానిస్టేబుళ్లకు పాస్‌పోర్ట్...?
- పోలీస్ స్టేషన్‌లో అధికారుల అంతర్గత విచారణ

సీఐ జితేందర్‌రెడ్డి

అశ్వారావుపేట, జూలై 3: అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డిని ఐజీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. తనను సీఐ జితేందర్‌రెడ్డి, మరో నలుగురు కానిస్టేబుళ్లు వేధిస్తున్నారని ఆరోపిస్తూ అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను జూన్ 30వ తేదీన మహబూబ్‌బాద్‌లో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. విచారణకు కొత్తగూడెం ఎస్‌బీ సీఐ మడిపల్లి నాగరాజును, సీసీఎస్ ఎస్సై జె.ప్రవీణ్‌ను ఆదేశించారు. వీరిద్దరూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుపుతున్నారు. అసలేం జరిగింది..? ఏ విషయంలో విభేదాలు ఏర్పడ్డాయి..? వేధింపులు ఎలా జరిగాయి..? అసలు మూల కారణాలేమిటి..? ఇలా అన్ని విషయాలపై ఆరా తీశారు. కానిస్టేబుళ్లు శివ, సుభానీ, పీఎస్ నాయుడు, శేఖర్‌లకు పాస్‌పోర్ట్ జారీ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. విచారణ వివరాలు వెల్లడించేందుకు విచారణ అధికారులు నిరాకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

- 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధంగా ఉంచాం
- సత్తుపల్లి వజ్రోత్సవ వన మహోత్సవంలో మంత్రి సురేఖ
- మనిషి మనుగడకు పచ్చదనమే మూలం: పొంగులేటి

పర్యావరణ పరిరక్షణకు.. మొక్కల పెంపకమొక్కటే మార్గం

సత్తుపల్లిలో మొక్కలు నాటుతున్న మంత్రులు

సత్తుపల్లి టౌన్, జూలై 3 : పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. అలాగే, ప్రతి జిల్లాకూ లక్ష్యాలను నిర్దేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధంగా ఉంచామన్నారు. మొక్కలను నాటి సంరక్షిస్తే అవి మనకు జీవితకాలమంతా ఆక్సిజన్‌తోపాటు పండ్లు, ఫలాలను అందిస్తాయని అన్నారు. ఇళ్లలో నాటుకునేందుకు ప్రజలు ఎన్ని మొక్కలు అడిగినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వన మహోత్సవంలో భాగంగా సత్తుపల్లి మండలం గొల్లగూడెంలోని అటవీ భూమిలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బుధవారం ఆమె హాజరయ్యారు. మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి 33,320 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సత్తుపల్లిలోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇళ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం పెద్దపెద్ద వృక్షాలను తొలగిస్తున్నామని అన్నారు. దీంతో చల్లని నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. 1959లో కేంద్ర మంత్రి కేఎం మున్షీ ఈ వన మహోత్సవానికి నాంది పలికారని గుర్తు చేశారు. దాని ప్రేరణగానే ఇప్పుడు ఈ వజ్రోత్సవ వన మహోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు.

మనిషి మనుగడకు పచ్చదనమే మూలం: పొంగులేటి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మనిషి మనుగడకు పచ్చదనమే మూలమని అన్నారు. మొక్కలు నాటాలనే సంకల్పాన్ని మనం మరో పది మందికి కల్పిస్తే వన మహోత్సవం విజయవంతమవుతుందని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. వన మహోత్సవమంటే కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి కార్యక్రమమని అన్నారు. ముందుగా మంత్రులకు స్థానిక విద్యార్థులు జాతీయ పతాకంతో స్వాగతం పలికారు. పచ్చని పల్లె పాటకు ఎన్‌సీసీ కేడెట్లు చేసిన నృత్యం ఆకట్టుకుంది. అనంతరం వన మహోత్సవ అవగాహన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, ఖమ్మం సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు మధుసూదన్‌నాయక్, సన్యాసయ్య, అటవీ శాఖ అధికారులు భీమానాయక్, సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, ఇతర శాఖల జిల్లా అధికారులు ఎస్.వినోద్, హరికిషన్, వెంకటరాములు, ఎల్.రాజేందర్, కే.మహేశ్, ప్రకృతి కవి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల విత్తనాలకు పూజలు

దేవస్థానం ఈవోకు వడ్లను అందిస్తున్న శ్రీకృష్ణ చైతన్య సంఘ సభ్యులు

భద్రాచలం, జూలై 3 : ఏటా శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి కల్యాణంలో వినియోగించే తలంబ్రాల కోసం కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘ సభ్యులు భద్రాచలం రామాలయంలో వరి విత్తనాలకు బుధవారం పూజలు చేయించారు. 14వ కోటి గోటి తలంబ్రాల మహా యజ్ఞంలో భాగంగా శ్రీకృష్ణ చైతన్య సంఘ సభ్యులు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవికి వరి విత్తనాల కుండలను అందజేశారు. ఆలయ అర్చకులు వాటికి ప్రత్యేక పూజలు చేసి సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కల్యాణం అప్పారావు మాట్లాడుతూ 13 ఏళ్లుగా తాము వరి విత్తనాలకు పూజలు చేయించి వాటిని కోరుకొండకు తీసుకెళ్లి పొలంలో చల్లుతున్నామని తెలిపారు. పంట పండిన తర్వాత శ్రీరామ నవమి నాటికి కోటి గోటి తలంబ్రాలను తయారు చేసి స్వామి వారి ఆలయానికి తీసుకొస్తామని చెప్పారు. పంట కోసే సమయంలో కూడా శ్రీరాముడు, ఆంజనేయస్వామి, జాంబవంతుడు తదితరుల వేషధారణలో భక్తిశ్రద్ధలతో వరి పంటను కోయిస్తామని తెలిపారు. అంతేకాక వివిధ ప్రాంతాల్లోని భక్తులకు వరి విత్తనాలను పంపించి, వారితో నిష్ఠగా గోటితో వడ్లను ఒలిపించి ఆ గింజలను భద్రాద్రి రామయ్యకు అందజేస్తున్నామని పేర్కొన్నారు.

విపత్కర పరిస్థితులను అధిగమిస్తాం..

భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు

ఓఎస్డీ కార్యాలయ ఆవరణలో డీడీఆర్ఎఫ్ బోటుని పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 3 : ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు పోలీస్ శాఖ తరపున డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డీడీఆర్ఎఫ్) బృందం సిద్ధమైందని భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఓఎస్డీ కార్యాలయంలో ఉన్న బోటుతోపాటు ఫోర్స్ పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో గోదావరి నది పరీవాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాలు జలమయమై.. అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందిన వెంటనే ఈ ఫోర్స్ సహాయక చర్యలు చేపడుతుందని తెలిపారు. డీడీఆర్ఎఫ్ బృందానికి అన్ని రకాల సామగ్రిని అందజేస్తామని తెలిపారు. అనంతరం డీడీఆర్ఎఫ్ సభ్యులకు ఆపత్కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ(ఆపరేషన్స్) పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ శంఖ్వార్, ఆర్ఐ ఆపరేషన్స్ బి.రవి, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఎంటీవో సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు ప్రారంభించండి : పీవో

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, జూలై 3 : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతుల పనులను వెంటనే ప్రారంభించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఐటీడీఏ డీఈలు ఏఈలు, ఏపీఎంలు, వీవోలతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టే పనులపై మండలాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ప్రతి పాఠశాలలో మంచినీటి సౌకర్యం, దానికి సంబంధించిన ప్లాట్‌ఫామ్, పంపింగ్, మైనర్ రిపేర్లు, ప్లోరింగ్, ప్లాస్టింగ్ పనులు, బాత్ రూమ్స్, టాయిలెట్స్ పిల్లలకు సరిపోయే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ నెల 15 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవోలు, డీఈలు, ఏఈలు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఎస్ఆర్పీలు, వీవోలు పాల్గొన్నారు.

తలలో పెన్ను గుచ్చుకున్న చిన్నారి మృతి

ఖమ్మంలో చికిత్స పొందుతూ మృత్యువాత

రియాన్షిక (ఫైల్)

భద్రాచలం, జూలై 3: భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన రియాన్షిక (4)కు రెండురోజుల క్రితం (సోమవారం) ప్రమాదవశాత్తు తలలో పెన్ను గుచ్చుకున్న విషయం విదితమే. కాగా ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి బుధవారం మృతిచెందింది. యూకేజీ చదువుతున్న రియాన్షిక మంచంపై కూర్చొని నోట్స్ రాస్తూ ప్రమాదవశాత్తు కిందపడగా ఎడమ చెవి అగ్రభాగంలో తలలోకి పెన్ను దిగింది. తీవ్ర రక్తస్రావం కావడంతో తల్లిదండ్రులు వెంటనే చిన్నారిని భద్రాచలం పట్టణంలోని ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. పాపను పరిశీలించిన వైద్యులు శస్త్రచికిత్స చేసి పెన్నును తొలగించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం పాప మృతిచెందింది. అప్పటివరకు తమతో ఉన్న రియాన్షిక మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సుభాష్‌నగర్ కాలనీలో విషాదఛాయలు కమ్ముకున్నాయి.

ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు

చిన్నారులకు అథ్లెటిక్స్‌లో ఎంపికలు

పాల్వంచ రూరల్, జూలై 3 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చిన్నారులకు అథ్లెటిక్స్ ఎంపికలు బుధవారం నిర్వహించారు. ఎంపిక పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పలు అంశాల్లో నిర్వహించిన ఎంపిక పోటీలకు 80 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో 15 మందిని ఎంపిక చేసి.. ఈ నెల 7న హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మహీధర్ తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్, నాగరాజు, మల్లికార్జునరావు, ప్రసాద్, ఓంకార్, కృష్ణ, చిన్నారావు, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఇది రుణ భారతం

న్యూఢిల్లీ, జూలై 3: భారత్.. అధిక రుణ భారాన్ని ఎదుర్కొంటున్నదని ఎన్‌సీఏఈఆర్ డైరెక్టర్ జనరల్ పూనమ్ గుప్తా అన్నారు. దేశ జీడీపీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్పులు దాదాపు 82 శాతంగా ఉన్నట్టు చెప్పారు. అయితే చాలావరకు రుణాలు స్థానిక కరెన్సీ అయిన రూపాయల్లోనే ఉండటం, దేశ వృద్ధి రేటు కూడా ఆకర్షణీయంగా ఉన్న కారణంగా ఇప్పటికైతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్‌సీఏఈఆర్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో గుప్తా మాట్లాడుతూ.. మొత్తం అప్పుల్లో మూడింటా ఒక వంతు రాష్ట్రాలవని చెప్పారు. రాబోయే ఐదేండ్లలో రుణ భారం మరింతగా పెరిగేందుకు వీలుందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ హామీ ఉండటం వల్ల రాష్ట్రాలపై పెద్దగా ప్రభావం పడకపోవచ్చన్నారు.

ఎన్నికల హామీలతో..

సాధ్యం కాని హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తున్న వివిధ పార్టీల వల్లే రాష్ట్రాల అప్పులు ఇంతలా పెరుగుతూపోతున్నాయని తక్షశిల ఇన్‌స్టిట్యూషన్ కౌన్సిలర్ ఎం గోవింద రావు ఈ సందర్భంగా అభిప్రాయపడటం గమనార్హం. గత ఏడాది ఆఖర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ సైతం పెద్ద ఎత్తున సబ్సిడీలు, సంక్షేమ పథకాలు, రుణ మాఫీ హామీలతోనే అధికారంలోకి వచ్చినది తెలిసిందే. ముందుగా చెప్పినట్టుగా ఈ హామీల అమలుకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుండగా.. తీవ్రంగా వేధిస్తున్న నిధుల కొరతనూ చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో ఎన్‌సీఏఈఆర్ చర్చలో పాల్గొన్న గోవింద రావు వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలావుంటే 2022-23 నాటికి పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల అప్పులే మిగతా రాష్ట్రాలకన్నా ఎక్కువగా ఉన్నాయి. అయితే మున్ముందు ఈ జాబితాలో దక్షిణాది రాష్ట్రాల పేర్లూ ఉంటాయన్న అంచనాలు వస్తుండటం గమనార్హం.

ఇక పెద్దగా లాభాలుండవ్

దేశీయ స్టాక్ మార్కెట్లపై ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఎంఫ్ అంచనా

రాబోయే మూడేండ్లూ అంతంతమాత్రంగానే సూచీల కదలికలు

ముంబై, జూలై 3: రాబోయే మూడు సంవత్సరాలు మదుపరులకు ఈక్విటీ మార్కెట్లలో పెట్టిన పెట్టుబడులు ఆశించిన స్థాయిలో రాబడులను అందించకపోవచ్చని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ ఆర్ జానకిరామన్ అంచనా వేస్తున్నారు. గడిచిన మూడేండ్ల మాదిరిగా దేశీయ స్టాక్ మార్కెట్లు తదుపరి మూడేండ్లు పరుగులు పెట్టకపోవచ్చని బుధవారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. కానీ ఇతర పెట్టుబడి సాధనాలతో పోల్చితే మాత్రం ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మెరుగ్గానే ఉంటాయన్నారు. అయితే అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ ఆల్‌టైమ్ హైని తాకిన నేపథ్యంలో జానకిరామన్ అంచనా మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

లాభాల స్వీకరణ దిశగా..

ప్రస్తుతం మార్కెట్ వాల్యుయేషన్స్ అధికంగా ఉన్నాయన్న జానకిరామన్.. నిజానికి గత కొన్నేండ్లుగా ఆయా కంపెనీల ఆర్థిక ఫలితాలను మించి వాటి షేర్లు ట్రేడ్ అవుతున్నాయని చెప్పారు. అయితే ఇకపై మదుపరులు తమ పెట్టుబడులను తిరిగి తీసుకునే దిశగా అడుగులు వేయబోతున్నారన్నారు. సూచీలు జీవనకాల గరిష్ఠాల్లో ఉన్న వేళ లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు పెద్దపీట వేస్తారని చెప్పున్నారు. కాగా, స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున వస్తున్న ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో) పైనా స్పందించారు. కొత్తగా లిస్టింగ్ అవుతున్న సంస్థలు అందివచ్చిన సొమ్మును తెలివిగా వాడుకోవాలని సూచించారు. ఇదిలావుంటే ఓ మల్టీక్యాప్ కొత్త ఫండ్‌ను ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఆఫర్ చేస్తున్నది. ఈ నెల 8న మొదలై.. 22న ముగుస్తుంది. ఒక్కో యూనిట్ రూ.10కి లభిస్తుంది.

రూ.445.43 లక్షల కోట్లకు..

బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో బుధవారం రూ.445.43 లక్షల కోట్లకు చేరింది. భారీ లాభాల నడుమ మదుపరుల సంపద రూ.4,45,43,642.29 కోట్లు (5.33 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ 0.86 శాత0 చొప్పున పెరిగాయి. రంగాలవారీగా బ్యాంకింగ్ షేర్లు 1.75 శాతం లాభపడ్డాయి. ఆర్థిక సేవలు, టెలీకమ్యూనికేషన్స్, సర్వీసెస్, ఇండస్ట్రియల్స్, ఎఫ్ఎంసీజీ సూచీలు 1.55 శాతం నుంచి 0.81 శాతం వరకు పుంజుకున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్ విలువ అత్యధికంగా 2.49 శాతం పెరిగింది. కొటక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్ షేర్లు ఆకర్షణీయ లాభాలను అందుకున్నాయి.

తొలిసారి 80వేలకు సెన్సెక్స్

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మరో చారిత్రక స్థాయిని తాకింది. తొలిసారి 80,000 మార్కుపైకి వెళ్లింది. గరిష్ఠంగా 80,074.30 వద్దకు చేరింది. అయితే మదుపరుల అమ్మకాల ఒత్తిడితో రికార్డు స్థాయిని నిలుపుకోలేకపోయింది. అయినప్పటికీ 545.35 పాయింట్లు లేదా 0.69 శాతం ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 79,986.80 వద్ద స్థిరపడింది. కాగా, కేవలం 3 నెలల్లోనే సూచీ ఏకంగా 5వేల పాయింట్లు పెరగడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 162.65 పాయింట్లు లేదా 0.67 శాతం ఎగిసి మొదటిసారి 24,286.50 వద్ద నిలిచింది. ఒకానొక దశలోనైతే 24,307.25 వద్దకు వెళ్లి ఇంట్రా-డే హైని నెలకొల్పింది.

సెన్సెక్స్ హైలైట్స్

తేదీ	పాయింట్లు
07-02-2006	10,000
11-12-2007	20,000
26-04-2017	30,000
03-06-2019	40,000
03-02-2021	50,000
24-09-2021	60,000
11-12-2023	70,000
03-07-2024	**80,000**

వాణిజ్య

కియా సెల్టోస్ ప్రియం

న్యూఢిల్లీ, జూలై 3: దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన సెల్టోస్ ధరను పెంచుతున్నట్లు కియా ప్రకటించింది. ఈ నెల నుంచే అమలులోకి వచ్చేలా సెల్టోస్ కార్ ధరను రూ.2 వేల నుంచి రూ.19 వేల వరకు పెంచుతున్నట్లు తెలిపింది. దీంతో ఈ కారు రూ.10.90 లక్షల నుంచి రూ.20.37 లక్షలలోపు లభించనున్నది.

ఏజీపీ గ్రీన్‌పాక్ 230 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, జూలై 3: గ్లాస్ ఉత్పత్తుల సంస్థ ఏజీఐ గ్రీన్‌పాక్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్, భువనగిరి, ఇస్నాపూర్ ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, నూతన టెక్నాలజీని అందుబాటులోకి తేవడానికి రూ.230 కోట్ల మేర పెట్టుబడి పెట్టబోతున్నట్లు కంపెనీ సీఈవో రాజేశ్ ఖోస్లా తెలిపారు. అలాగే మధ్యతూర్పు, యూరప్ దేశాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భాగంగా ఎగుమతులను పెంచుకుంటున్నట్లు ప్రకటించారు. ఏడాది క్రితం అందుబాటులోకి వచ్చిన భువనగిరి ప్లాంట్‌లో ప్రస్తుతం రోజుకు 154 టన్నుల గ్లాస్ ఉత్పత్తి అవుతున్నదని, నూతన టెక్నాలజీ కోసం ఆర్‌అండ్ డీ సెంటర్‌ను కూడా మరింత బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించారు. 160 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌తో 2,400 మందికి ఉపాధి లభిస్తున్నాయి.

వోల్వో ఈవీ కారు!

న్యూఢిల్లీ, జూలై 3: స్వీడన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం వోల్వో.. దేశీయ మార్కెట్‌పై మరింత పట్టు సాధించడానికి ప్రయత్నాలను వేగవంతం చేసింది. దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఈవీలను మాత్రమే విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి ప్రతీయేటా ఒక్కో ఈవీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్ మార్టిన్ తెలిపారు. ఇక నుంచి పెట్రోల్, డీజిల్ వాహనాల విక్రయాలను నిలిపివేసే యోచనలో సంస్థ ఉన్నట్లు తెలుస్తున్నది.

10 లక్షల కోట్లకు దేశీయ ఆహార మార్కెట్

2030 నాటికి చేరుతుందని అంచనాలు

న్యూఢిల్లీ, జూలై 3: దేశీయ ఆహార సేవల పరిశ్రమ అంచనాలకుమించి రాణిస్తున్నది. 2030 నాటికి ఈ రంగం రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని బెయిన్ అండ్ కంపెనీ, స్విగ్గీ సంయుక్తంగా 'హా ఇండియా ఈట్స్ పేరుతో విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అలాగే కస్టమర్లు 45 కోట్లకు చేరుకోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం రూ.5.5 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నది. వచ్చే ఏడేండ్లలో ప్రతియేటా 10-12 శాతం మధ్యలో వృద్ధిని నమోదు చేసుకుంటుందన్న సర్వే.. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల నుంచి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని వెల్లడించింది.

- ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ విభాగం ప్రతియేటా 18 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నది.
- 2023లో 12 శాతంగా ఉన్న వినియయం 2030 నాటికి 30 శాతానికి చేరుకుంటుందన్న అంచనా.
- భారత్‌లో కంటే చైనాలో నాలుగు రెట్లు అధికంగా రెస్టారెంట్లు ఉన్నాయి.
- ప్రస్తుతం 32-34 కోట్లుగా ఉన్న ఆహార సేవల మార్కెట్ కస్టమర్లు..వచ్చే ఆరేండ్లలో మరో 11 కోట్లు పెరిగి 43 నుంచి 45 కోట్లకు పెరగనున్నారు.
- దేశవ్యాప్తంగా 50 నగరాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ సర్వేను రూపొందించింది.

స్టార్ హెల్త్ 'హోమ్ హెల్త్‌కేర్' సేవలు

చెన్నై, జూలై 3: స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ.. ఇంటివద్దనే హెల్త్‌కేర్ సేవలు ప్రారంభించింది. కస్టమర్లకు ఇంటి వద్దనే ఆరోగ్యానికి సంబంధించిన సేవలు అందించాలనే ఉద్దేశంతో కేర్24, పోర్టీ, కాల్ హెల్త్, అతుల్య హోమ్‌కేర్, అర్గాల వంటి సంస్థలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఇంటి వద్దనే జ్వరం, గ్యాస్ట్రో సమస్యలు, మూత్ర నాళాల్లో ఇన్ఫెక్షన్ వంటి రోగులకు చికిత్స అందించనున్నారు. ఈ సేవలకోసం టోల్-ఫ్రీ నంబర్ 044-69006900 లేదా స్టార్ హెల్త్ మొబైల్ యాప్‌ను సంప్రదించాలని సూచించింది. ఇలా సంప్రదించిన వారికి వీలైనంత త్వరగా డాక్టర్ వారి దగ్గరికి వచ్చి చికిత్స చేయనున్నారు. ఐదు రోజులపాటు చికిత్స కోసం డాక్టర్ ఫీజుతోపాటు నర్స్‌కు అయ్యే రూ.7000-7,500 ఖర్చు ను సమ్ అస్యూర్డ్ కింద కట్ చేసుకోనున్నారు.

కూత కూయదిక

ఆర్థిక సుడిగుండంలో చిక్కుకొని విలవిల • నాలుగేండ్లకే మూతపడ్డ దేశీయ స్టార్టప్



- ఒక దశలో రోజువారి యాక్టివ్ కస్టమర్లు 21 లక్షల మంది.. నెలవారీగా కోటి మందికి తగ్గకుండా ఉన్నారు.
- సంస్థలో టైగర్ గ్లోబల్, ఏసల్, 3వన్4 క్యాపిటల్, కలారి క్యాపిటల్‌లు పెట్టుబడులు పెట్టాయి.
- హిందీ, తెలుగు, తమిళం,